The notion that if anything can upset a person then such a person is not fully enlightened is the most commonly entertained thought perhaps based on scriptural authority and social convention. It is an acknowledged fact that being unemotional can be the result of drugs, depression, dementia or simply "who cares" attitude of persons. It is a fact that there are many enlightened persons in all traditions who loved their cause so dearly and fought for the same very aggressively and that they could also laugh, cry, play or over eat and also get angry if need be.

Perfect behaviour in accordance with the customs and traditions in a society is also considered as one of the main qualities of an enlightened person. But admirable behaviour however desirable is not essential to enlightenment. Once we understand the real purpose behind such behaviour the fact of outwardly despicable behaviour may prove to be a camouflage for an enlightened behaviour. There are in fact many traditions in spirituality where the Masters act as harsh and irascible task Masters. To cite a case: Once a disciple offered a cup of tea to his master. The master had two or three sips of the same and threw the remaining on the disciple. When the disciple looked amazed at this unconventional and rude behaviour, the master remarked 'you think the tea is good for my stomach and consider it dirt for your attire?' I do not here promote any bad conduct but only am stressing the fact that good conduct is not a part of enlightenment. Then questions like why Master has a hookah or Sri Krishna spoke lies and was known for unconventional ways of behaviour or how Balarama could be godly when he is a known drunkard would not arise the moment we accept their spiritual supremacy and Masterhood. Also you will be able to be kind to yourself when any such lapse occurs and continue with positive motivation. We need to know and acknowledge that we are not products of sin as some religions would try to convince us.

Master says categorically in his message in 1970 that we are pure by birth because we descended from purity.

Enlightenment is not any of these or all these and we should understand that many notions about the same, affect us to maintain pure motivation to do our sadhana. Enlightenment or realisation is discovering our true and real nature and become the Real Man.

However many aspirants who have fixed up the goal when they start to practice, experience some apprehension and find they are not fit for the task. Master has clearly stated that such a fear is meaningless and stressed the need to have faith in oneself. He also stressed the need to have firm faith in the path and the Master. The method of meditation he has given us is simple and direct. The object of meditation should naturally be one in tune with the nature of the ultimate condition. All traditions stated that the nature of Ultimate consciousness is Light however differently they might have described the same. Master asks us to accept that idea of Light but not in any form and also says it is light without luminosity since that is finest and subtlest thought we can maintain.

One of the abhyasis wrote to me that he was asked meditate and live with the idea that it is Master who is meditating and he is

doing everything in life as if Master is doing it for him. I think I need to share my views on this. Master has accepted the idea of meditation on the Master provided such a Master is perfect and merged in the Ultimate consciousness. If the goal of realisation of real nature is for enhancing the compassion towards the humanity in particular and all beings in general we naturally can adopt this method because we find the Master as the embodiment of compassion and love as every one of us have experienced. This method then would be a technique for enhancing our own love and compassion.

When we seek Oneness with the Master we understand that Master is not an external 'wisdom personality' but is essentially our internal sap which is the same as the Master. The fallacy of meditation on the form of the Master as external to us is what makes the method itself meaningless. When we adopt this method we should relate to Master as the embodiment of our own fundamental nature even as the last part of the Prayer suggests.

It is true in some techniques that we adopt in cleaning processes we visualize the Master above our heads and we externalize him, nevertheless, because we are fundamentally viewing him as the embodiment of all perfections of all the Masters, which nature is

what we strive for in our own essential nature and we wish to reveal this nature by removing the dirt and stains which obscure our true and real nature, it is not an act of externalization.

In the meditation on the form of the Master apart from imagining that our true nature and that of the Master get merged we need to think of our body as his body, our speech as his speech, and our mind as his mind. Such a holistic and organismic and integral concept of Master is the basic format or basic technique of the meditation on the form of the Master. This should not be confused with any two or three dimensional versions of the form of Master who lived with us as one of us. The most essential and fundamental characteristic of this meditation is the awareness that Master embodies the peace and the all encompassing love and complete compassion. When we were asked to love the One who loves all, he was hinting this. The main advantage when we visualize our self as Master is we are not merely thinking of our body as a different type of body, we are relating to the body speech, and mind of the figure all at once. Now, in order specifically to relate to the Sri Ramchandras consciousness we should note that it is the light without luminosity that we are asked to meditate in the heart where the heart beats. It is necessary to have this pure motivation to love the Master who loves all in order that we progress in the path as

part and parcel of the humanity and it is the whole of humanity that needs to evolve into the category of Real Man.

If we consider tranquility and the state of nothingness we are faced with during meditation the question whether such a state of nothingness is the real state we are to finally arrive at. Truly the relaxation of the mind in this way is the beginning of tranquility. When we are meditating, we need to relax into a state of stillness, which is to say where our mind is at rest, without impeding the mind's clarity or lucidity. And, while we are practicing, there arises a variety of experiences. Some of them are lucid; some of them are not lucid.

Among the experiences which arise, there are some that indicate defects in the meditation. To cope with wavering thoughts that arise in our minds during meditation is one of the problems we face. We are asked to ignore them but we find them as versatile as flying clouds, or comparing them with waves they are as mighty as the waves of the Ocean. We know the clouds and waves are not separate from the sky and ocean.

We know that our minds move frantically in voidness and we find it not separating itself from the Void. Yet in the experience of Void there are more practical difficulties. Once we know that the initial Stir or Kshob and our mind are of the same nature we can

easily appreciate the thoughts and feelings which are not 'out in the open' but lying deep down in the heart and making us move on and on. Nearer the Centre the waves are subtle yet very powerful and do not permit any peep into the Sanctum. Master said he could have a peep and was pushed out.

Another difficulty is the experience of torpor, which has two varieties. There is what we could call torpor itself, and there is obscurity, which is a further development of that. Torpor is the absence of clarity, the absence of any cognitive lucidity in the meditation, and obscurity is even beyond that, where there is a thick dullness. Now, the problem with torpor and obscurity is that they obviously bring about the disappearance of mindfulness and, therefore, of alertness as well. This cannot be confused with the state of Nothingness which we arrive at much later.

The final state of Nothingness is a direct awareness of Nothingness. We may remind ourselves of the basic mathematical principle of Zero. Every thing in the world consists of positive and negative elements called by various names in various sciences. But it is Zero that makes a thing positive or negative. This is what our Master tried to explain in his philosophy. Zero is the essence of existence. Through both sides

of Zero the whole manifestation happens. We experience Nothingness or emptiness and when look into that emptiness itself as an object and look for its essence again we find that it is empty of inherent existence. This is what is termed by mystics as 'emptiness of emptiness.' That is also the experience of many advanced persons amongst us.

Another problem that arises in meditation may be called excitement. Excitement is when the lucidity of the mind becomes too intense and becomes conceptual. And, therefore, the mind generates lots of thoughts, past, present, and future, and so on. They are so many and so intense that we can not stop them or let go of them. Now, this can be either a pleasant or an unpleasant excitement. It could be excessive excitement in being too happy or too enthusiastic: Or it could be a feeling of deep unhappiness or discontentment. In either case, the result is the thoughts which distract us. Now, there are, obviously, a lot of things that can go wrong with meditation, but basically all of them are included within these two types of defects, torpor and excitement.

When we look at torpor we need to use positive motivation to get rid of torpor and that will be effective, because the nature of torpor is a mental dullness which is, to some extent, a lack of

motivation. Therefore, recollecting the qualities of the Master and recollecting the benefits of meditation can sometimes promote the clarity that will cut through the torpor. We should keep in mind that the' form of emptiness is the emptiness of the form'. Keeping the Master in mind always enables us to know this 'form of emptiness' as the state of devotion to Master. This is the state we find when the awareness of our self and that of the Master is had and we are not able to distinguish between the two. Out of Supreme love they appear to swallow up each other; but feel separate again for the joy of being two. They are not completely the same but neither are they different.

Remembering the Master Pujya Babuji Maharaj while we are feeling void is a superior method of constant remembrance. This is what I called earlier as being aware of the Master in his presence. While offering prayer we naturally invoke the Master and if we do not dwell in the thoughts expressed in the Prayer and are unmindful of the words in the Prayer we do get into a state of torpor. Many aspirants have told me that they seem to get into the state of restfulness even as they were repeating the Prayer. If we make a routine ritualistic recitation we will get into a state of torpor and would commit the same mistake of doing japa or mantra recitation.

I have tried to present the importance of proper motivation to practice the path and the ways in which we can handle some of the difficulties in sadhana based on my personal practice. I pray that all of us move further in the path and spread the message of the Master. We have the blessings of the Master and we shall prove worthy of being His disciples.

* * *

## Universal Love-Development Of

**"Universal love is there where all identities seem to become nonentities, and Oneness alone appears to be pervading. When this state is developed, and someone likes to enhance it, then he/she should include oneself in it, and then adopt it to oneself. Before this, if someone tries to enhance the condition, then, suppose he/she creates love for ten persons, there remain twenty more to be loved. If one may like to sharpen the former condition, one is to conceive the state (in which one has included oneself) as love and love alone."**

**[30-06-1944: pg.44-45 (A.B.II - I)]**

# 7. అనుభవ పూర్వక అన్వేషణ

\- -పూజ్య శ్రీ రామంచంద్రజీ మహారాజ్

శాశ్వత సత్యప్రాప్తి ఒక అనుభవపూర్వక అన్వేషణ. దానికి అభ్యాసానుభవం ద్వారా కలిగే ప్రత్యక్ష జ్ఞానము ముఖ్యావసరం. అన్వేషణకు అవసరమని చెప్పబడే కఠోర జీవిత నియమాలు సామాన్య మానవ జీవితమునందు ఆచరణ యోగ్యములు కావు. నేడు ప్రపంచానికి కావలసినది శాస్త్రీయ పద్ధతులపై ఆధారపడి, మన సామాన్య జీవితముతో సన్నిహిత సంబంధము కలిగిన సమర్ధవంతమైన విధానం. మన సమర్ధ గురువర్యులు యీ సమస్యలన్నింటిని పరిగణించుచు, మన శారీరక, మానసిక దుర్బలతలను, స్వల్ప ఆయుఃపరిమాణాన్ని దృష్టిలో ఉంచుకొని తన కృపా కటాక్షముచే మనకు యీ అత్యంత సులభమార్గాన్ని ప్రసాదించారు. ఇది సాధ్యమైనంత అతి స్వల్ప కాలంలో అనవసర శ్రమ, ప్రయాసలు లేకుండ మహోన్నత విజయాన్ని తప్పక కలుగజేస్తుంది.

సహజమార్గ విధానంలో గురువు తన అంతఃశక్తులను ప్రయోగించి అభ్యాసిలో నిద్రాణమై ఉన్న శక్తులను చైతన్యము కావించి, వేగపరచి ప్రాణాహుతి ద్వారా దివ్యధారాప్రవాహాన్ని అతడి హృదయం వైపుకు

మళ్ళించడం జరుగుతుంది. దాని ఫలితంగ, అభ్యాసి మరింత ఆనందానుభూతి పొందుతూ ఆధ్యాత్మికంగా పురోగమిస్తూ వుంటాడు. అభ్యాసి దీనిని గ్రహించడానికే కేవలం సన్నద్ధం అవవలసి ఉంది. వేరు మాటలలో చెప్పాలంటే దానిని పొందుటకు తగిన సమర్ధత, అర్హత తనకు కలిగేటట్లు చేసికోవాలి. ఈ విధంగా ఇదివరకు యుగాల పర్యంతము నిరంతర శ్రమ, ప్రయాసలు అవసరమైన దానినంతటిని యిప్పుడు చాల సులభంగ, బహుస్వల్ప కాలంలో, ఏ శ్రమ లేకుండానే సాధించడం సాధ్యమవుతుంది. కాని యిదంతా అనుభవపూర్వకమైంది. ఏవిధంగాను మాటలలో చెప్పలేనట్టిది, కేవలం ప్రత్యక్షానుభవమే దీని గుణగణాలను విశదపరుస్తుంది.

ఈ విధానంలోని గొప్ప వింత ఏమనగా, శిక్షణను పొందిన శిక్షకుడు నిజానికి తాను ఒకానొక స్థితిని స్వయముగ చేరకున్నప్పటికి, అభ్యాసులు ఆ స్థితిని ప్రాణాహుతి ద్వారా రుచి చూడగలిగేటట్లు చేయగలడు. దీనికి కారణం అభ్యాసికి ప్రాణాహుతి ద్వారా యిచ్చేది ఏదైనా, దానిని స్వయంగా చేసేవాడు నిజానికి శిక్షకుడు మాత్రం కాదు. శిక్షకుడు వ్యక్తిత్వం ద్వారా సమస్తం చేసేది ఆ సమర్ధ గురువర్యులే. ఆవిధంగా శిక్షకుడి వ్యక్తిగత పరిమితులు అభ్యాసిపై ఎటువంటి ప్రభావాన్ని కలిగి ఉండవు. ప్రాణాహుతి

ద్వారా బాహ్యానికి అతడు ప్రసారం చేస్తున్నట్లు కనపడేది అంతా నేరుగ అనంతం (Unlimited) నుండే వస్తుంది. ఏమైనప్పటికి శిక్షకుడు అభ్యాసి వైపుకు ప్రవాహగమనాన్ని కదిలించడానికి తన సంకల్ప శక్తిని తగినంతగ అభివృద్ధి పరచుకొని ఉండాలి.

మనస్సులో ఉంచుకోవలసిన తరువాతి ముఖ్య విషయము నైతిక క్రమశిక్షణ, దీనిని గురించి ప్రతి ఒక్కరు శ్రద్ధ వహించవలసి ఉంది. తనకు గాని, తన సంస్థకు గాని చెడ్డపేరు తెచ్చే పనిని ఎన్నడు చేయరాదు. అతడి జీవన విధానము, ఇతరులతో వ్యవహరించే తీరు ప్రేమ, కరుణ భావములతో ఉత్తేజితమై నిరాడంబరంగాను, నిగర్వంగాను, మర్యాద పూర్వకంగాను ఉండాలి. ఇది అతడికి గూడ శాంతి, సంతృప్తులకు కారకమవుతుంది. తన సమస్త ప్రాపంచిక బాధ్యతలను, కర్తవ్యాలను సక్రమంగా నిర్వహిస్తూనే నిరంతర దైవిక చింతనలో లీనమై పవిత్రము, నిరాడంబరము అయిన జీవితాన్ని సాగించాలి. తన ప్రాపంచిక బాధ్యతలను పూర్తిగా విస్మరించి గృహమునుండి పారిపోయి ఎటువంటి నిర్దిష్ట లక్ష్యము, ప్రయోజనము లేకుండ తిరుగాడుట ఎవరికీ ఎంత మాత్రం సమర్థనీయం కాదు. వాస్తవానికి వైరాగ్యమని పిలువబడే ఆ స్థితిలో కూడ సాధకుడు ప్రాపంచిక భావాలనుండి విముక్తుడవ్వడం అరుదుగ

జరుగుతుంది. దైవాన్ని అలక్ష్యం చేసిన గృహస్థు దైవాన్ని మోసగించినట్లు భావిస్తే విరాగి యని పిలువబడే వ్యక్తి మరింత పాపి అవుతాడు. కబీరు మహనీయుడు చాల యుక్తంగ చెప్పాడు.

> "భగవంతుడు బ్రహ్మచారికి ఇరవై అడుగుల దూరంలోనూ,
> సన్యాసికి ముప్పై అడుగుల దూరంలోను ఉంటాడు.
> కాని తన హృదయంలో ఆయనను ఆరాధించే
> గృహస్థుడిలోనే ఆయన నివాసం ఏర్పరచుకొని ఉంటాడు."

మనం నిజానికి సర్వదా భగవంతునితోను, భగవంతునిలోను ఉండడానికి ప్రయత్నించాలి. ఆయననుండి ఒక్క క్షణంకూడ ఎన్నటికి దూరం కాకూడదు. మనం యీ స్థితివరకు వచ్చినప్పుడు, మనం నిరంతరం వైరాగ్య స్థితిలోనే ఉంటాము. ఈ విధంగా భగవంతునితోటి అనుబంధము ప్రపంచంతోటి నిస్సంగత్వంగా పరిణమిస్తుంది. అదే నిజమైన వైరాగ్యము.

కొందరు వ్యక్తులు యీ విధానంలో నిర్దేశించబడిన పద్ధతులు వాటంతటి అవే అంతిమ లక్ష్యప్రాప్తికి సరిపోవునన్న భావంతో ఉన్నట్లు కనబడుతున్నారు. కాని అది సరికాదు. సహజ మార్గ సాధనా

విధానాన్ని గురించి చెప్పేటప్పుడు దాని యదార్థ తత్వాన్ని మీ దృష్టికి నేను తీసుకురావలసి ఉంటుంది. అభ్యాసి తన మనస్సును కేవలం దాని బాహ్య అంశాల మీదనే ఉంచరాదు. దురదృష్టవశాన్న ప్రజలు తమ దృష్టిని కేవలం లాంఛనప్రాయమైన నియమాలు, పద్ధతుల మీదనే ఉంచి యదార్థతత్వాన్ని అలక్ష్యం చేస్తున్నారు. ఈ విధానంలో ఆధ్యాత్మిక శిక్షణ, ప్రాణాహుతి ద్వారా జరుగుతున్నప్పటికి అత్యంత ముఖ్యము, తప్పని సరి అయిన ఒక విషయాన్ని అభ్యాసి తనలోనే అభివృద్ధి పరచుకోవాలి. అది అభ్యాసానికి అనుబంధంగ ఉండవలసిన భక్తి ప్రేమలు. ఈ అంశాన్ని సాధకుల పురోగతిని త్వరితం చేయడానికి శ్రీ కృష్ణపరమాత్మ రాజయోగంలో ప్రవేశపెట్టారు. ప్రేమను పెంపొందించుకొనే ఏకైక మార్గం సతతస్మరణ. నిత్య కార్యకలాపాలను నిర్వర్తించేటప్పుడు నీవు వాటిని దైవాదేశాలకు విధేయుడవై నిర్వహించుచున్నట్లుగాను, అందువలన అది నీ కర్తవ్య భాగంగాను భావించాలి. ఈ సులభ పద్ధతిని సరైన భావంతో అనుసరించినట్లయితే అది పరతత్వముతో మీరు అనునిత్యం సంబంధాన్ని కలిగి వుండేలా చేస్తుంది. దానివలన మరొక ప్రయోజనం కూడా ఉంది. నీకు యికపై సంస్కారాలు ఏర్పడకుండ ఆగిపోతాయి. సతత స్మరణ దైవంతో సాన్నిహిత్యాన్ని పెంపొందిస్తుంది. అదే భక్తిగ పరిణమిస్తుంది.

సంకల్పంలోని వేడిమి ఉద్వేగాన్ని ప్రేరేపించడమే దీనికి కారణం. నీవు దీనిని ఒక అలవాటుగ మార్చుకున్నట్లయితే నీలో ప్రేమ ఎంత త్వరగా వృద్ధిచెందుతుందో గమనిస్తావు. ఇదే వాస్తవానికి ఆధ్యాత్మిక జీవితంలో ఒక ముఖ్యాంశం.

కొన్ని సంస్థలలో సాధనకు అనుసరించే విధానాన్ని తరచు గుప్తంగా ఉంచుతారు. తమ సంస్థలలో నియమప్రకారం చేరడానికి ఒప్పుకున్నవారికి మాత్రమే వాటిని వెల్లడించడం జరుగుతుంది. వారి మూలోద్దేశం ఏమిటో బొత్తిగా అర్థం చేసుకోడానికి వీలుకాదు. ప్రకృతికి రహస్యాలు లేవు. నా ఉద్దేశంలో దైవమార్గాన్ని అనుసరిస్తున్నామని ప్రకటించుకునే వారికి కూడ అటువంటిది ఏదీ ఉండరాదు. మన సంస్థలో అనుసరించే పద్ధతి హృదయంపై ధ్యానం చేయడం. పతంజలి కూడ యీ పద్ధతినే చేయమని చెప్పారు. ఈ విధానంయొక్క మూలసూత్రం గురించి నా 'రాజయోగ ప్రభావం'లో చర్చించాను. నేను మళ్లీ దాని గురించి యిక్కడ చెప్పదలుచుకోలేదు. వ్యక్తి అస్తిత్వమునుండి స్థూల్యతను విసర్జించుటలోను, అత్యంత సూక్ష్మత్వాన్ని పొందుటలోను యీ పద్ధతి అపారంగా తోడ్పడుతుంది. దైవము సంపూర్ణ స్థూలరహితుడు. అందువలన అటువంటి సూక్ష్మము మరియు పరిశుద్ధము అయిన స్థితిని పొందడమే

ఈశ్వర ప్రాప్తి అవుతుంది. ఇదే యీ విధానంలోని అత్యుత్తమ గుణ విశేషం. ఆవరణల రూపంలో పేరుకొని పోయిన స్థూలత్వమునుండి అభ్యాసి విముక్తుడగుటకు యిది సహకరిస్తుంది. ఈ విషయంలో ప్రాణాహుతి పద్ధతి ద్వారా గురువు చేసే సహాయము అత్యంత ముఖ్యం. ఈ కారణంచేత అభ్యాసి స్థూలత్వమును తననుండి తొలగించడానికి బదులు, దానిని మరింత వృద్ధి చేసే పద్ధతుల, సాధనల నుండి దూరంగా ఉండడం ముఖ్యావసరం. సాంప్రదాయ సిద్ధంగా వస్తున్న తప్పుడు విధానాలకు మనము ఎన్నడు కట్టుబడి ఉండిపోరాదు. అవి ఆశించే ఫలితాలను యిస్తున్నట్లు కనబడదు. వాటికి బదులు సూక్ష్మత్వము వైపు మన పురోగమనానికి దోహదం చేసే వాటిని మాత్రమే మనం అవలంబించాలి.

మనిషి తన దృష్టిని అంతరాత్మవైపు మళ్ళించినప్పుడే నిజమైన మనిషి అవుతాడు. అసలైన సత్‌తత్వ అన్వేషణ అందులోనే ఉంది. దీనిని అనుసరించే వాడు దేనినుండి సమస్తము వచ్చిందో ఆ మండలంలో తన స్థానాన్ని స్థిరపరచుకొని ఉంటాడు. వేరు మాటలలో, అతడు ప్రధాన మూలంతో సంబంధాన్ని ఏర్పరచుకుంటాడు. అప్పుడు మిగిలి ఉన్న ఒకే ఒక విషయం దాని విస్తరణ. ఇందుకోసం నిర్దేశించబడిన అభ్యాసము సరిపోతుంది. నేను అత్యంత సులభ పద్ధతులను చెబుతాను.

అయినప్పటికి కొందరు వాటిని ఎక్కువగ లక్ష్యపెట్టరు. కారణం వారికి నిజమైన తపన లేకపోవడం కావచ్చును. తపన సృష్టించబడినప్పుడు (దైవము ఆవిధంగా సంకల్పించుగాక!) లక్ష్య సిద్ధి, అనే సమస్య ఎంతో కాలం పట్టదు.

మన సహచరులలో అత్యధికులు వారి స్వప్రయోజనానికి అత్యధిక ప్రాముఖ్యతనిస్తూ దానియందే నిమగ్నులై ఉన్నారని చెప్పడానికి నేను విచారిస్తున్నాను. అనేక జన్మలు గడచిపోయినాయి. అయినప్పటికి మన 'మూలము' నకు కి తిరిగి వెళ్ళలేకపోయాము. ఇప్పటికి కూడ దాని కోసం హృదయంలో ఆకాంక్ష పునరుజ్జీవింపబడినట్లు కనబడడం లేదు. వాస్తవానికి యిదంతా దైవకృపపైనే ఆధారపడి ఉంది. నేను వారికి యివ్వగలిగినంత వరకు వారు దానిని నానుండి పొందెదరు గాక! దానికి పైగా వారి ఆకాంక్ష యింకా కొనసాగినట్లయితే, నేను ఎంతో సంతోషంతో మరింత నైపుణ్యం కల మరొకరిని వెదకికొనమని వారికి సలహా యిస్తాను. జనులు నాకంటె ఔన్నత్యాన్ని పొందేటట్లు చూడడమే నాకత్యంత ఆనందదాయకమైన విషయం. నేనేమిటి, నేనెక్కడున్నాను అన్నది నా గురువర్యులొక్కరికే పూర్తిగా తెలుసును. నేనర్థం చేసికోగలిగినది మాత్రం యింతవరకే; అది నా స్థితియొక్క అవధిని నిర్ణయించడం నాకు సాధ్యం

కాదని, ఇంకా ఎంతదూరం యీదవలసి ఉందో తెలియదని; ఏమైనప్పటికీ, నా సహచరులెవరైనా ఆ తరువాత ఎప్పుడైనా దీనిని పూర్తిగా అర్థం చేసుకున్నట్లయితే అతడు యీ సమయాన్ని సంపూర్ణంగ వినియోగించు కోలేక పోయినందుకు విచారించవలసి వస్తుంది. నేను పదే పదే గుర్తు చేస్తున్నప్పటికి వారి హృదయాలు ఎందుకు చలించకుండ వుంటున్నాయో నాకాశ్చర్యం కలిగిస్తోంది. ఇది బహుశః నాలోని కొన్ని లోపాలవలన కావచ్చు.

మన పద్ధతి ఎంత సరళమైనదంటే యీ కారణం చేతనే కొన్ని సమయాలలో దాని నిజమైన అంతరార్థాన్ని ప్రజలు గుర్తించడం చాల కష్టమవుతోంది. ప్రజలు భగవంతుణ్ణి ఆయన ఎట్లున్నాడో ఆ విధంగా సరిగ్గా గ్రహింపక తమ అభిరుచులకు, అభీష్టాలకు అనుగుణంగా మనస్సులలో సృష్టించుకున్న అనేక కృత్రిమ కల్పనారూపాలలో యిమిడ్చి ఆ విధంగ ఆయనను పూర్తిగ మాయా కోశంలో పడవేయడం వలన కష్టాలు ఉత్పన్నమవుతాయి. వారు ఆయనను ఆ విధంగానే ఆరాధిస్తారు. దాని ఫలితంగ వారే మాయలో చిక్కుకుంటారు. వేరు మాటలలో చెప్పాలంటే వారు స్థూల రూపంలో ఉన్న మాయను ఆరాధించినవారవుతారు. ఇప్పుడెవరైన వారికి దీనిని వివరించడానికి పూనుకుంటే, అతడు తమను

మోసగించ ప్రయత్నిస్తున్నాడని భావించి పారిపోతారు. అనేక మాయా వర్ణములలో తమకు తాముగ అద్దబడి వారి అభిరుచులకు అనుగుణంగ పలువన్నెల విషయాలను అందజేసే మహాత్ములనే ప్రజలు ఎక్కువగ మెచ్చుకుంటారు. అత్యంత ముఖ్యమైన యీ వాస్తవాల ఎడల శ్రద్ధ వహించక ముక్తి ఎవరికి లేదో వారినుండే దానిని పొందాలని అన్వేషించడం వారు సామాన్యంగ చేసే పొరపాటు. నిజానికి వారిలో అనేకులకు ముక్తి కొరకై ఎటువంటి కోరిక లేదు. వారు తమ ప్రాపంచిక లక్ష్యాలు నెరవేరడానికి మాత్రమే దేవుళ్లను, దేవతలను అంటిపెట్టుకుని ఉంటారు. దైవాన్ని ఆరాధించే వారు కూడ కొందరుండవచ్చు. అది ఏదో సందర్భంగా మాత్రమే అది కూడ కేవలం వారి స్వార్థ ప్రయోజనాలకే. వాస్తవానికి వారు యీ విధమైన ఆధ్యాత్మిక శిక్షణను పొందడానికి అర్హులు కారు. దానికి సమర్థులూ కారు. యదార్థానికి మనం 'ఐక్యత'వైపు పయనిస్తుండగా వారు మరొక ప్రక్క 'వైవిధ్యము' వైపుకు పయనాన్ని కొనసాగిస్తూ ఆలోచనా ప్రవాహాన్ని అనేక భిన్న మార్గాలలో నడిపిస్తున్నారు. ఆ విధంగ మన భావనా శక్తి విభిన్న మార్గాలలో ప్రయోగింపబడడం వలన బలహీనమై భగ్నం కాబడి శాశ్వత సత్యప్రాప్తికై మన ప్రయత్నాలు వైఫల్యం చెందుతాయి. సాధారణంగా అటువంటి వ్యక్తులను మన సత్సంగంలో

చేర్చుకోను. ఎందువలనంటే, వారికై నా శ్రమంతా నిష్ఫలం అవుతుందని నా నమ్మకం. దాని ఫలితంగా వారి కొరకు నా కాలాన్ని వృధా చేయడంకంటె ఆధ్యాత్మిక ప్రయోజనం కోసం తపించే యితరులకు దానిని ఉపయోగించాలి.

ఈ విధానంలో ఏకైక పరతత్వమైన ఆ దైవారాధనకు తప్ప మరి దేనికి ఎంత మాత్రం అవకాశం లేదు. దీనితో పాటు దేవుళ్లు, దేవతల ఆరాధనను కొనసాగించడం అనేది ఏమాత్రం సాధ్యం కాదు. దానిని విడిచిపెట్టలేనంత బలహీనత ఎవరికైన ఉన్నట్లయితే, దానిని విడిచిపెట్టమని నేనతడిని నిర్బంధించలేను. కాని అటువంటి సందర్భంలో అతడి ప్రగతికి నేను బాధ్యుణ్ణి కాలేను. అవసరం లేని దానిని విడిచి పెట్టడానికి వారు సిద్ధంగా లేనప్పుడు, యితర మార్గాల కొరకు యితరుల వద్దకు వారెందుకు వెళ్ళవలసి వస్తుంది? వారు యితర మార్గాలు, పద్ధతుల వెంట పడడమే, తామనుసరించే దానిలో వారికి గట్టినమ్మకం లేదని, తమ హృదయాంతరంలో దానిలో ఏదో తప్పుని, లోపాన్ని గుర్తించారని నిరూపిస్తుంది. సరైన విధానానికి దారి చూపమని కొంతకాలం ఆ దైవకృపకై శ్రద్ధతో ప్రార్థించడమే వారనుసరించదగ్గ ఏకైక మార్గం. ప్రత్యక్ష నిదర్శనం కల సాధన కోసం అనుభవపూర్వకమైన ఆధ్యాత్మిక

శిక్షణావిధానాన్ని అనుసరించడం ముఖ్యావసరం. దీనికి మనకు సరైన మార్గదర్శకత్వం కావాలి. గ్రంథాలనుండి పొందే మార్గదర్శకత్వం ఏమంత లాభదాయకం కాదు. అది తరచు తప్పుదారి పట్టించి, అప్పుడప్పుడు ప్రమాదకరంగ కూడ పరిణమిస్తుంది. గ్రంథాలలో నిర్దేశించిన పద్ధతులు బాహ్య విషయాలను మాత్రమే స్పృశిస్తూ తరచు తికమక పెడతాయి. మందుల పేర్లను వాటి గుణగణాలను గ్రంథాలలో చదివినంత మాత్రాన ఒక వ్యక్తి ఎన్నటికి సరైన వైద్యుడు కాలేడు. అదే విధంగా ఒక వ్యక్తి దైవం, ఆత్మ మొదలైన వాటి గురించి, మార్గమునగల వివిధ ఆధ్యాత్మిక స్థితుల గురించి బాహ్య భౌతిక పరిజ్ఞానాన్ని సంపాదించినంత మాత్రమున లక్ష్యాన్ని పొందినానని ఎన్నటికీ చెప్పుకోలేడు. మామిడిపండు రుచిని పూర్తిగా గ్రహించడం కేవలం పుస్తకాలలో దానిని గురించిన వర్ణనను చదివినంత మాత్రాన సాధ్యం కాదు. వంటకం యొక్క రుచికి నిదర్శనం దానిని తినడంలోనే ఉంది అనే సామెత అందరికీ తెలిసినదే.

ఆధ్యాత్మిక మార్గంలో ప్రజలకు మార్గదర్శకత్వం వహిస్తామని చెప్పుకునే యీనాటి గురువులు ప్రజలకు వారి పురోగమనం గురించి తప్పుడు ఆశలు కల్పించి అటువంటి మార్గాలనే అనుసరించమని ప్రోత్సహిస్తారు. ప్రజలు కూడా తమవైపునుండి తామనుసరించ

వలసినదిగా చెప్పబడిన పద్ధతులు వారి భౌతిక, మానసిక, ఆధ్యాత్మిక ప్రగతికి సంబంధించినవా లేవా అనే దానిని అర్థం చేసికోడానికి ఎన్నటికీ ప్రయత్నించరు. అనేకుల విషయంలో వారు ప్రగతిని సాధించినట్లుగా భావించబడినప్పటికి, వాస్తవానికి వారు జీవ, మాయ, బ్రహ్మలను గురించిన తాత్విక వివాదములందే ఎక్కువగ చిక్కుకొని ఉన్నట్లు కనబడుతోంది. ప్రజలు ఒక మహాత్ముని దర్శనానికి వెళ్లినప్పుడు వారికి మరే యితరమైన ముఖ్యోద్దేశము ఉండదు. వారికి సాధారణంగ యివి మాత్రమే చర్చనీయాంశాలవుతాయి. అటువంటి సమస్యలకు పరిష్కారమార్గం ఒకవేళ లభ్యమైనప్పటికీ అది వారి ఆధ్యాత్మిక ప్రయోజనానికి ఏవిధంగానైనా ఉపకరిస్తుందా లేదా అనే ప్రశ్న యిప్పుడు ఉత్పన్నమవుతుంది. లేదనడమే దానికి సరైన జవాబని నేననుకుంటాను. అప్పుడు దానివలన వారికి కలిగిన ప్రయోజనం ఏమిటి? అది కేవలం మానసిక తర్కమే కాని వేరు కాదు.

అనేక మంది ప్రజలు చీకటిలోనే తడవులాడుకుంటున్నారు. వారు రాళ్లు దైవానికి ప్రతినిధులుగ నిలుస్తాయని భావిస్తారు. వారు విచక్షణా జ్ఞానాన్ని పోగొట్టుకొని ఉన్నారు. మనిషికి, మనిషికి మధ్యన, మనిషికి, యితర జీవులకు మధ్యన ఉన్న తారతమ్యాన్ని వారు

గుర్తించలేకపోతున్నారు. మనిషి అనగా ఎవరు? మానవత్వంతో నిండిన వాడే మనిషి. సరైన అర్థంలో ఒక మనిషిని అతడు ఏవిధంగా ఉండాలో అటువంటి మనిషిగా చేయగలవాడే అసలైన మనిషి. అతడే యదార్థమునకు సంపూర్ణ మానవుడు. అతడు అటువంటి వాడని ఏవిధంగా నిర్ణయించగలము? అతడు అసమాన అసాధారణ విషయాలను ప్రదర్శించే మాంత్రికుడు గాని, ఇంద్రజాలకుడు గాని కాజాలడు. కాని భక్తులలో అటువంటి ఇంద్రజాలకులు అనేక మంది ఉండవచ్చు. వారు కనిష్ట ప్రమాణంలో కూడ నిజానికి భక్తులు కారు. అయినప్పటికి వారావిధంగ నటించే కపటులు. వారి జపమాలలోని ప్రతి పూసను పట్టుకుని "రామ్, రామ్"అని అంటూనే ఉంటారు, కాని వారి హృదయం మాత్రం ఆ భావంనుండి ఎక్కడో తిరుగులాడుతూనే ఉంటుంది.

ప్రజలలో అత్యధికులు భక్తిగీతాల్ని పాడుతూ, "జయ, జయ" ధ్వానములను చేయడం నీవు చూస్తావు. చిత్ర పటాలను, విగ్రహమూర్తులను ఆచార ప్రకారం ఆరాధించడం వారికి అలవాటు. వారికి కథలు - వాటి వివరణలు భక్తి సాధనాలు; పవిత్ర గ్రంథపారాయణ ఆరాధన; చర్చలు, ఉపన్యాసాలే జ్ఞానసిద్ధి, బోధకులు, ప్రచారకులు కూడ తక్కువ లేదు. ఎవరి దగ్గరకైనా వెళ్లండి, అతడు మీకు ఏదో ఒకటి

అనుసరించమని చెబుతాడు.  వారు చేసే ఆర్భాటాలకు సమస్త ఆకాశం ఆ గొడవతో ప్రతిధ్వనిస్తుంది.  అప్పటికి కూడ అది వారి హృదయాలలో ప్రతిబింబించకపోవడమే అన్నిటికన్న విచిత్రం.  ఇంత గొడవ, ఆర్భాటం చేసినప్పటికీ, వారు ఎప్పుడూ ఎక్కడ ఉన్నారో యిప్పుడు కూడ అక్కడే ఉంటారు.  పొందవలసిన దానిని పొందడం లేదు, పోగొట్టుకోవలసిన దానిని పోగొట్టుకోనూ లేదు.  వారి భక్తి ఆరాధనను ప్రదర్శించడానికి వారు విలపించారు, జపించారు, స్తుతించారు, దుఃఖించారు కాని అదంతా నిష్ప్రయోజనం. అయినప్పటికీ వారు తాము భక్తులమని భావిస్తారు, మహాత్ములుగా కీర్తింపబడుతారు.  యిదంతా నటనకు ప్రతిఫలంగా లభించినది.  వారు వారి భక్తులలో గురుస్థానాన్ని పొందుతారు.  వారి పొగడ్త వారికి తెచ్చిపెట్టినది యింత మాత్రమే.

సామాన్య ప్రజలు సాధారణంగ అనుసరించే ఆరాధనా పద్ధతులలో అనేకమైనవి ఒక విధంగా కాకున్న మరోవిధంగానైనా పొగడ్త రూపాలేనని అనడం అసమంజసం కాదు.  వాటియందు అనురాగము కాని, ప్రేమ కాని, శరణాగతి కాని బొత్తిగా ఉండవు.  స్పష్టంగా వారు చేసేదంతా తమనుతాము తృప్తిపరచుకోడానికే గాని వారు ఆరాధించే దేవుళ్ళను తృప్తి పరచుటకు కాదు.  దీనికి యింద్రియాలతో సన్నిహిత సంబంధం

ఉండుటవలన ఇదొక హీనమైన కోరిక. వేరు మాటలలో చెప్పాలంటే, వారెల్లకాలం యింద్రియాలలోనే చిక్కుపడి ఉంటారు. అది ఒక అర్థరహితమైన భావంగా కనబడుతుంది. ఈ కారణంగానే, వారు ఎంతో కష్టపడి నటించినప్పటికి, వారు ఆ అపార దైవకృపను శాశ్వతంగా పోగొట్టుకున్నవారుగా మిగిలిపోతారు.

దీన్నంతటిని మీకు వివరించడంలో నాకు గల ఒకే ఒక ఉద్దేశం, అటువంటి బాహ్యాపరమైన ముఖస్తుతి ప్రదర్శనలు హృదయంలో అంతఃచైతన్యాన్ని మేల్కొలపడానికి ఎంతమాత్రం పనికిరావని మీ మనస్సులో దృఢమైన అభిప్రాయాన్ని కలిగించడానికే. ఇదంతా యింద్రియాలకు సంబంధించిన ప్రాపంచిక వాంఛల కొరకే. నిజానికి వీటికి అంతే లేదు. దీనికి కారణం ఒక విషయ వాంఛ తీరిన వెంటనే దాని స్థానంలో మరొకటి పైకి లేస్తుంది. అందువలన యీ సాధనలు వాంఛలు, కోరికల వలనుండి మనకు విముక్తిని కలిగించే మార్గాన్ని చూపవు. దాని ఫలితంగ వాటివలన ఎటువంటి ప్రత్యక్ష ప్రయోజనం లేదు.

నిజమైన భక్తికి యింద్రియాలకు సంబంధించిన ఎటువంటి భౌతిక వాంఛ ఉండదు. అది నిజమైన ఆకాంక్షతో ప్రేరేపించబడుతుంది. అది

ఎటువంటి ఆకాంక్ష అంటే, అది తీరినప్పుడు దాని స్థానంలో మరొక దానిని పుట్టనీయక, సమస్త ఆకాంక్షలను అంతమొందిస్తుంది. యదార్థానికి అది మన యాత్రకు అంతిమ గమ్యమైన మూలము యొక్క స్మృతి. సహజంగానే మూలము యొక్క స్మృతి దైవస్మరణను మన హృదయంలో సజీవంగా ఉంచుతుంది. అదేవిధంగా దైవస్మరణ కూడ మన హృదయంలో మూలము యొక్క స్మృతిని సజీవంగా ఉంచుతుంది. నిజానికి అది అంతము లేని అంతము. దాని కొరకు పడే తపన భౌతికత్వ పరిధికి అతీతంగా ఉంటుంది. అది ఇంద్రియ పరిధికి కూడ అతీతంగా ఉంటుందని వేరే చెప్పనవసరం లేదు. సామాన్యంగ దీనినే శాశ్వత సత్వ ప్రాప్తి అని, ఐక్యమని, గమ్యమని, అంతమని అర్థం చేసికొంటారు.

దానిపైగల అనురాగాన్ని వేరే విధంగా "సతతస్మరణము" అని వివరించవచ్చు. నిజానికి భక్తి అంటే అదే. కానట్లయితే అది కేవలం అపహాస్యమే అవుతుంది. అందువలన దానిని పొగడ్త అని మాత్రమే అనగలం. పొగడ్త చేసేవాడికి, చేయించుకున్నవాడికి యిద్దరికీ కూడ హానికరం. ఒక చక్రవర్తి తన చుట్టూ స్తోత్ర పాఠకులను కలిగివుంటే అతడు ఆ కారణంగా ప్రమాదంలో చిక్కుకోడం తథ్యం. అందుచేత అతడు యీ చెడును అరికట్టడానికి కఠిన చర్యలను తీసికోవాలి. ఆ ప్రయోజనం

నెరవేరడానికి ప్రకృతి కూడ ఒక కార్యక్రమాన్ని బహుశః అనుసరించే ఉంటుంది. ఏమైనప్పటికీ ఫలితము దానంతటదే కాలక్రమంలో వెలుగులోకి వస్తుంది.

* * *

# 8. సమర్థ గురు పూజ్య లాలాజీ – ప్రాణాహుతి

- కె.సి.నారాయణ

125 సంవత్సరములక్రితము దివ్యత్వము పూజ్య లాలాజీ రూపముతో ఫతేఘుడ్‌లో బసంత్ పంచమినాడు అవతరించింది. మానవ జీవితము యాంత్రిక మరియు సాంకేతిక ప్రగతికి అలవడుతున్నరోజులవి. విద్యుత్తు మరియు అణుశాస్త్రము ఇంకా విజృంభించని రోజులవి.

అయినా, దివ్యత్వమునకు తెలియనిది ఏముంటుంది? రాబోవు రోజులు మానవుణ్ణి ఎంతగా దిగజారుస్తుందో తెలిసి అట్టి దురవస్థనుంచి తప్పించడానికై మార్గాన్వేషణచేసి, ప్రాణాహుతియను దివ్యశక్తిని భగవంతునినుంచి సంపాదించి మానవకళ్యాణానికై వినియోగించిన పుణ్యమూర్తి సమర్థ గురువు పూజ్య లాలాజీ. తన జీవితమంతా మానవునిలో యున్న పాశవిక ప్రవృత్తులను ఎలా భగవత్ పరంగా మళ్ళించగలమో, మరియు యాతని ఆలోచనలు దైవీకం చెయ్యవచ్చో అనే అంశాలపై తన దృష్టిని మరల్చి తగువిధానాలను కనుగొని వాటిని మనకందించడానికై కృషిచేసిన మహనీయుడు ఆయన. అంతకంటే కూడ ఆయన తనని తాను తన ప్రియ శిష్యుడయిన మన బాబూజీలో

ఐక్యమయి వినూత్న ఆధ్యాత్మిక అధ్యాయం ప్రారంభంకావించారు. ఆ లయమే మనకు విశిష్టమూర్తిత్వాన్ని, మన పూజ్య బాబూజీగారిగా, భగవంతుడు ప్రసాదించడానికి తోడ్పడింది. ఇది ఆధ్యాత్మిక చరిత్రలో కనీ వినీ ఎరుగనిది. ఒక అవతారం యొక్క సమయము ముగియక మునుపే అంతటి మూర్తి ప్రభవించడము ఇంతకు ముందు ఎప్పుడూ జరుగలేదు. మానవుని దుర్గతి, పూజ్య లాలాజీ గారి అపార ప్రేమ, మన పూజ్య బాబూజీ గారి అంకిత భావము ఇట్టి అసాధ్యాన్ని కలుగచేసింది. పూజ్య లాలాజీ గారు బహు కష్టమయిన అష్టాంగయోగాన్ని మనందరికి వీలుపడేలా సులభతరంచేసి మనకు ఒక వినూత్న యోగ మార్గాన్ని పూజ్య బాబూజీ ద్వారా అందచేసారు. ఆత్మ, పరబ్రహ్మంలో లీనమవడం అంటే అదేదో సన్యాసులు, పరివ్రాజకులు చేసేపనియని, అది సంసారులకు వీలుపడదనే మూఢ నమ్మకాన్ని కాదని, అది ఎంత సులువో తెలియచేసే పద్ధతిని మనకు అనుగ్రహించారు. ఆత్మన్ యంటే మననంచేసే శక్తి కలిగియుండి కదలుతూయుండేదనియు, బ్రహ్మన్ యంటే మననంచేసే శక్తి కలిగియుండి పెరుగుతూయుండేదని విడమర్చి చెప్పి, దీనిని అందరూ సాధించగల సమర్థత కలిగియున్నారని చెప్పి మనందరినీ బ్రహ్మస్వరూపులుగా కమ్మని, ఇది మన జన్మహక్కనీ

ప్రబోధించిన మహామనీషి పూజ్య లాలాజీ. మన స్వార్థానికి మూలపట్టయిన శారీరక సుఖములపట్ల కోరిక. భౌతిక, ప్రాపంచిక విషయములందాసక్తి మున్నగు వాటినుండి విడివడలేనటువంటి మన దౌర్భాగ్యపు స్థితి మనలను ఎట్లు అశక్తులుగావించుచున్నదో ఎరిగినవాడయిన ఆ మహానీయుడు, మనకు మన పూజ్య బాబూజీ గారిని, మనలను మన గమ్యం చేర్చేలా సర్వసమర్థునిగా మలచడానికై తన్ను ఆహుతి చేసికొన్న మహానీయుని జన్మదినం, బసంతపంచమి, సర్వమానవాళికి పర్వదినం. చిన్ననాడు విన్న పాట: ఎంతని పొగడుదు, ఏమని నుడువుదు, ఔరా ఈ వింతను కనుగొనగా ... వింతే మరి - - పశువుగాయున్న మనలను, మానవులుగా చేసి మనీషిగా చెయ్యగల పద్ధతి యుందంటే వింతే మరి. అది నిజమని అనుభవం ద్వారా మనకు తెలుసు. తెలిసినదానిని పంచుకోవడం ఎదిగినవారల నైజం. సహనావవతు, సహనౌ భునక్తు ...

ఓం శాంతిః శాంతిః శాంతిః.

(సత్యపథము : బసంత్ సంచిక :1998 : 5-2)

# Determination

**- Pujya Babuji Maharaj**

What I want is that all of you rise as sun of spirituality!

But how is it possible?
When you do not let the shadow of earth eclipse the sun

And when that is possible?
When you orbit in such a way as your movement be direct.

How to find this orbit? How to move direct?
By keeping the destination in full view.

How to remember the destination?
By becoming one with it

And when can a person be one with that?
When you lose yourself.

And how to lose oneself?
By bearing no other thought in the heart than that

And how is that possible?
By practice

How practice is possible?
Through love and interest.

How love and interest can be engendered?
By remembering constantly.
And how constant remembrance be cultivated?
Through determination.

How determination is possible?
When we gird up our loins to sacrifice our pleasures and to shake off idleness.

# TRAINING PROGRAMME

Institute of Sri Ramchandra Consciousness, Hyderabad is conducting free Training Programme for those who are interested in Pranahuti Aided Meditation for consecutive two days on Second Saturday and Second Sunday of every month. The training programme will be conducted at "IMPERIENCE" training centre. Those who are interested may contact over telephone or log onto our website www.sriramchandra**.in** for registrations.


**IMPERENCE**

**Centre for reaserch and Training in**

**Pranahuti Aided Meditation**

5th Floor, Laxmi Paza, Entrenchment Road,

East Marredpally, Secunderabad – 500 026

Ph: 040 - 27731223